www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 13 | జనవరి | 2025
పేజీలు 8

## నెరవేరనున్న రైతుల సాగునీటి కల

-నేడు ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన -మంత్రి తుమ్మల ప్రత్యేక కృషి

2లో





# ఆనాటి సంబురమేదన్న..?

## తీరు మారుతున్న సంక్రాంతి సంతోషం

-లోగిళ్లకు నాటి కళ ఏదీ...?
-జాడలేని గంగిరెద్దులు
- కరువైన ఎద్దుల మువ్వల మోతలు






**ప్రజాపక్షం/ఖమ్మం :** సంక్రాంతి తెలుగు వారి పండుగలలో పెద్ద పండుగ. తెలుగు పండుగలలో ప్రకృతి పరంగా జరుపుకునే పండుగ సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం వైపు ప్రారంభమవుతున్న సందర్భంగా ఈ పండుగను జరుపుకుంటారు. వాతావరణంలోనూ ఎన్నో మార్పులు ఈ పండుగ నుంచి చోటు చేసుకుంటాయి. మానవ జీవన విధానాలలోనూ స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. అందుకే దీనిని ప్రకృతి పండుగ అంటారు. ఈ ప్రకృతి పండుగ రైతుల వ్యవసాయ ఉత్పత్తుల ఇంటికి చేరే సమయంలో జరుపుకునేది కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతికి ఒక ప్రత్యేక వాతారణం చోటు చేసుకుంటుంది. ఇప్పుడంటే రెండు, మూడు పంటలు వేస్తున్నారు కానీ ఒకప్పుడు సంక్రాంతికి పునాస పంటల పాటు అన్ని రకాల పంటలు చేతికి వచ్చేవి. ముగ్గులు, గొబ్బెలు, గంగిరెద్దులు, భోగిమంటలు, భోగిపళ్లు, కనుమ సంబురాలు ఇలా సంక్రాంతికి సంబురం అంతా ఇంతా కాదు. కోడి పందెల సంగతి చెప్ప నక్కర లేదు. పట్టణాలు, నగరాల్లో జీవిస్తున్న అనేక మంది సంక్రాంతి పండుగకు పల్లెబాట పడుతున్న ఎందుకో పల్లెలకు వెనకటి సంక్రాంతి కళ రావడం లేదు. సంక్రాంతి పండుగ సందర్భంగా లోగిళ్లకు నాటి కళ లేదు. ఇక ముగ్గులు ఎంతగా అలరించేవో ఇప్పటి తరానికి తెలియకపోవచ్చు కాని నాటి తరానికి ముగ్గుల ప్రత్యేకత తెలియంది కాదు. మూడు రోజుల పాటు ఏ ఇంటి ముందు చూసినా రంగు రంగుల ముగ్గులు ఒక కొత్త కళను తెచ్చిపెట్టేవి. ఇక రథం ముగ్గుల సంగతి చెప్పాల్సిన పని లేదు. మూడు రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ భోగితో ప్రారంభమవుతుంది. ఇక భోగి

మిగతా 2లో..

## పందేలు.. ఆంక్షలు..!



-ఎలాగైనా ఆడాలన్నది వారి లక్ష్యం
-ఆపాలన్నది వీరి బాధ్యత

2లో

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- ఇద్దరు మహిళా నక్సల్స్‌తో సహ ఐదుగురు మృతి

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా నక్సలైట్లతో సహా మొత్తం ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. హతమయ్యారు. ఆదివారం చోటు చేసుకున్న ఈ ఘటనను ఆ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు ధృవీకరించారు.. వివరాల ప్రకారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో

మిగతా 2లో..

## భూ సర్వే కోసం అధునాతన సామగ్రి



-భూ వివాదాలను పరిష్కరించండి
-ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న మైనింగ్ పై నివేదిక ఇవ్వండి
-అటవీ, రెవెన్యూ భూముల హద్దులను తేల్చండి
-సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/ఖమ్మం :** భూ వివాదాల పరిష్కారానికి కృషి చేయాలని భవిష్యత్తులో భూ వివాదాలకు ఎటువంటి తావు ఉండరాదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొత్త భూ చట్టం అమలులోకి వస్తున్నందున దీనిపై విస్తృతంగా ప్రచారం చేసి సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఆదివారం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి,

మిగతా 2లో..

# ఆనాటి సంబురమేదన్నా..?

(మొదటిపేజీ తరువాయి)
మంటలు గురించి ఎన్నెన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. పండుగ కనుమ రోజుల్లోనూ ఏ రోజు కరోజు ప్రత్యేక పూజలు సంబురాలు ఉంటాయి. జనమంత గ్రామాలవైపు పరుగులుపెడుతున్నా ఇదివరికిలా పండుగ రోజుల్లో రచ్చబండ చర్చలు మచ్చుకు కూడా కానరావడం లేదు. గ్రామాలకు చేరిన పట్టణ జనం సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ముందే సుకుని కూర్చుంటున్నారు. అలా పలకరిస్తూ బజార్ల వెంట నడుస్తూ రచ్చబండల దగ్గర, గ్రామ కూడళ్ల వద్ద పోగుపడడం లేదు. అసలు మరి విచిత్రం ఏమిటంటే గ్రామ కూడళ్లకు వచ్చిన వారు సైతం ఎవరి సెల్‌ఫోన్‌లో వారు చూసుకుంటూ వాట్సప్‌లు, ఫేస్‌బుక్‌లు తిరగేస్తూ గడిపేయడం శోచనీయం. ఇక ఇప్పటి తరానికి ఆ ముగ్గుల ప్రత్యేకత తెలియక సిమెంటుతో చేసిన లోగిళ్ల ముందు రంగులతో ముగ్గులు వేస్తూ వాటిపై గొబ్బెమ్మలు పెడుతున్నారు. ఒకప్పుడు సంక్రాంతి అంటే గంగిరెద్దుల ఆటలు ఉండేవి. ఇప్పుడు ఆ వృత్తే కనుమరుగవుతున్నట్లు కనిపిస్తుంది. హరిదాసు కీర్తనలు చెవులకు ఇంపుగా ఉండేవి. ఇప్పుడు హరిదాసుల జాడ అసలే లేదు. సంక్రాంతి వచ్చిందంటే తెల్లజాతి పశువుల మెడలో కొత్త గంటలు, మువ్వలు కట్టేవారు. అవి నడుస్తుంటే ఆ మువ్వల చప్పుడుకు రైతు ఆనందపరవశ్యుడయ్యే వాడు. వ్యవసాయంలో వచ్చిన యాంత్రీకరణ పశువుల సంఖ్యను తగ్గించింది. పశు సంపద లేక పల్లె ఇప్పుడు బోసిపోతుంది. పిండి వంటల సంగతికి వస్తే సంక్రాంతికి అరిసెలు ఓ ప్రత్యేకమైన పిండి వంట. పల్లెల్లో నలుగురైదుగురు కూర్చుని వంటలు చేస్తూ పల్లె ముచ్చట్లు చెప్పుకుంటూ ఉండేవారు. ఇప్పుడు పల్లెల్లోనూ హోంఫుడ్స్ వెలిశాయి. కేజీల లెక్కన అరిసెలు కొనితెచ్చుకుంటున్నారు. పండుగ వాతావరణమే మారిపోతుంది. ఇక కోడిపందెలపై ఆంక్షలు. ఒకప్పుడు ఒక ప్రత్యేక వారసత్వంగా పరిగణించే కోడి పందెలలో ఇప్పుడు కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఇప్పుడు కోడి పందెమంటే అతిపెద్ద జూదం. నిర్వాహకులు సైతం దానిని వ్యాపారంగానే చూస్తూ జూదశాలలు నడిపినట్లు పందెం బరులు తయారు చేస్తున్నారు. అందుకే కోడి పందెలపై ఆక్షంలు మొదలయ్యాయి. ఒకప్పుడు సంక్రాంతి అంటే రైతులకు పంటలు ఇంటికి చేరి సంతోషకర వాతావరణం ఉండేది. పాలకుల వైఖరి, సహకరించని ప్రకృతి, గిట్టుబాటు కాని ధరలు వీటి నడుమ రైతు వేదనలోనే ఉన్నాడు తప్ప మరోక ఆలోచనలే లేదు. అందుకే సంక్రాంతి ఆచార వ్యవహారాల్లోనూ, ఆర్థిక వ్యవహారాల్లోనూ కళ తప్పుతుంది. ఆనాటి నవ్వులు, అప్యాయతలు, పలకరింపులు, సంబురాలు లేవన్నది వాస్తవం. అంతా కృత్రిమమే.

# భూ సర్వే కోసం అధునాతన సామగ్రి

(మొదటిపేజీ తరువాయి)
జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ వివాదాలపై ప్రత్యేక దృష్టిసారించి రెవెన్యూ అధికారులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్ మెంట్ పట్టాలకు సంబంధించి 40 ఏళ్లుగా సాగులో ఉన్న రైతులను గుర్తించి అటవీ శాఖాధికారుల సమన్వయంతో పరిష్కారం చూపాలన్నారు. భూముల సర్వే కోసం అవసరమైతే అధునాతన సామాగ్రిని సైతం అందుబాటులోకి తేస్తామని ఆయన తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అక్కడ భూ వివాదాలు పరిష్కారం చేసి అదే రీతి రాష్ట్రం మొత్తం అమలయ్యేలా చూస్తామని పొంగులేటి తెలిపారు. అటవీ భూములు, రెవెన్యూ భూముల సరిహద్దులను పక్కాగా తేల్చాలన్నారు. ఖమ్మంజిల్లాలో 15 సర్వే నెంబర్లలో 1500 ఎకరాలు రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు సమస్య ఉందని దీనిని సర్వే చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విదేశాలలో ఉన్న వ్యక్తులకు సంబంధించి కూడా భూములు ఉన్నాయని ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. జిల్లాలో ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు ఎక్కడ జరుగుతున్నాయి, దీనిపై వస్తున్న ఆదాయం ఎంత అనే నివేదికను తయారు చేయాలనిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లీజు ముగిసిన తర్వాత ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న మైనింగ్‌ను వెంటనే నిలిపి వేయాలని అటువంటి భూములను గుర్తించి ఇండ్ల నిర్మాణానికి కేటాయించాలని లేదా ఆదాయం వచ్చే ప్రణాళికలను రూపొందించాలన్నారు. నూతన రెవెన్యూ చట్టానికి సంబంధించి నిబంధనలు తయారు చేస్తున్నామని, అధికారులు సలహాలు ఇవ్వాలని మంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో లక్షన్నర ఎకరాల అటవీ భూమి ఉందని వీటిలో కొన్ని సమస్యలు ఉన్నాయని మండలాల వారీగా ఉన్న సమస్యలను మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీజ, అటవీ శాఖాధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పాలేరు నియోజక వర్గ ప్రత్యేకాధికారి రమేష్, తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోడిపందేల స్థావరాలపై నిఘా

**డ్రోన్ కెమెరాల ఏర్పాటు : సిపి సునిల్‌దత్**



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : సంక్రాంతి పండుగ నేపధ్యంలో కోడి పందెల నిర్వహణను కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసు కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. అందులో భాగంగా ఆదివారం జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో మూడు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కోడిపందాలు, జూదాను ప్రోత్సహించే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పందెలా నివారకుణ జోన్, మండల, గ్రామస్థాయిలో ఇప్పటికే కమిటీలు వేసినట్లు తెలిపారు. కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు, జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే స్థావరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలని సంబంధిత పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు. ఎవరైనా వీటి నిర్వాహణకు తోటలు, భూములు, గెస్ట్‌హౌస్‌లు అద్దెకిచ్చినట్లయితే వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. గత ఏడాది కోడిపందేలు నిర్వహించిన వారిని, కొళ్లకు కత్తులు కట్టిన వారిని గుర్తించి బెండవర్ చేయాలని ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశించారు.

### నేడు జిల్లాలో భట్టి పర్యటన

ప్రజాపక్షం/ఖమ్మం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సోమవారం ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్‌లో బయలుదేరి హెలికాప్టర్ ద్వారా ఖమ్మం కలెక్టరేట్‌కు చేరుకుంటారు. కలెక్టరేట్‌లో అధికారులు, అనాధికారులతో మాట్లాడనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిర గృహాలు, రేషన్ కార్డులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం మంచుకొండలో జరిగే ఎత్తిపోతల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంకు చేరుకుంటారు. మధిరలో రాత్రి బస చేసి మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి హైదరాబాద్ చేరుకుంటారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రియాంక గాంధీ సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి భారత్ జోడో న్యాయ యాత్రలో పాల్గొన్నారని ముందు చూపున్న రాజకీయ నాయకురాలిగా వినతికెక్కారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ప్రియాంక లాంటి నాయకురాలు ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశానికి చాలా అవసరం అన్నారు. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎంఎల్‌సిలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీ నారాయణ, కొప్పుల చంద్రశేఖర్, దొబ్బల సౌజన్య, సీతారాములు, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు , పల్లెబోయిన భారతిచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరనున్న రైతుల సాగునీటి కల

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రఘునాథపాలెం మండల రైతాంగ సాగునీటి కల నెరవేరనుంది. ఒక పక్క నాగార్జున సాగర్ ప్రధాన ఎడమ కాలువ మరో పక్క మున్నేరు నది ప్రవహిస్తున్న ఇప్పటి వరకు రఘునాథపాలెం మండల రైతులు ఆకాశం వైపు చూడటం తప్ప సాగునీటి వనరులు లేని ప్రత్యేక పరిస్థితి. వర్షం కురిస్తే, చెరువులు నిండితే సాగు లేదంటే బావులు, బోర్ల ద్వారా సాగునీటి వసతి కల్పించుకోవడం తప్ప మరొకటి లేదు. ఈ పరిస్థితుల్లో సాగునీటి సమస్య పరిష్కారానికి గతంలో అనేక ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. మున్నేరు నుంచి ఎత్తిపోతల పథకం లేదంటే చెక్‌డ్యాం నిర్మాణం ద్వారా సాగునీటిని అందించాలని గత ప్రభుత్వాలు ఆలోచన చేశాయి. ఖమ్మంనుంచి ప్రాతినిధ్యం వహిస్తూ వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఈ దఫా ఎట్టి పరిస్థితుల్లోనూ రఘునాథపాలెం మండలంకు సాగునీటిని అందించాలని రైతుల కలను సాకారం చేసే దిశగా ఎత్తిపోతల పథకంపై దృష్టిసారించారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ నుంచి వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి పైపులైన్ ద్వారా మంచుకొండ వరకు సాగర్ నీటిని తరలిస్తారు. మండలంలో ఉన్న ప్రధానమైన 30 చెరువులను నింపి సాగునీటి సమస్యకు పరిష్కారం చూపనున్నారు. ఇందు కొరకు రూ. 60 కోట్ల వ్యయం చేయనున్నారు. ఈ పథకానికి సంబంధించి సోమవారం నాడు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు రఘునాథపాలెం మండలం మంచుకొండ వద్ద శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# పందేలు.. ఆంక్షలు..!

ప్రజాపక్షం/ఖమ్మం : సంక్రాంతి అంటే గుర్తుకొచ్చేవి కోడి పందెలు.ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందెలు నిర్వహించరాదని నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ హెచ్చరికలు. ఏదో ఒక రకంగా పందెం ఆడాలన్నది పందెరాయుళ్ల లక్ష్యం. ఇప్పుడు ఈ రెండింటి మధ్య ఒక రకమైన పందెం నడుస్తుంది. ఖమ్మంజిల్లాలో కోడి పందెలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. కోడి పందెలు నిర్వహిస్తున్న బరుల వద్ద వివిధ రకాల జూదాలు నడుస్తున్నాయని అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందెలు నిర్వహించరాదని పోలీసులు తేల్చి చెబుతున్నారు. ఖమ్మం సిపి సునీల్ దత్ ఈ సందర్భంగా ప్రత్యేక హెచ్చరికలు చేశారు. ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. టాస్క్‌ఫోర్స్ బృందాలను రంగంలోకి దించి డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. అనుమానం ఉన్న ప్రతి చోట డ్రోన్ కెమెరాను ఉపయోగించి జాడ తెలుసుకుంటున్నారు. జూదం నిర్వహణకు అనువైన లేదా గతంలో నిర్వహించిన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. తోటలు, భూములు, అతిథి గృహాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. సమాచారం వచ్చిన వెంటనే అక్కడకు పోలీస్ బృందాలు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. ముందుగానే కోడి పందెలు నిర్వహించే వారిని కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేశారు. పోలీసుల వైఖరి ఇలా ఉంటే ఇక ఎలాగైనా పందెం నిర్వహించాలి. తెలంగాణలో కాకపోతే ఆంధ్రాలోనైనా పందెం ఆడాలన్న పట్టుదలతో పందెం రాయుళ్లు ఉన్నారు. కోడి పందెల కోసమే సుదూర ప్రాంతాల నుంచి స్వస్థలాలకు చేరుకున్న వారు ఉన్నారు. గతంలో తెలంగాణలో పూర్తి నిషేధం ఉన్నప్పుడు సైతం ఆంధ్రా సరిహద్దుల్లో యథేచ్ఛగా కోడి పందెలను నిర్వహించారు. ఇప్పుడు తెలంగాణలో అవకాశం లేని పరిస్థితుల్లో ఆంధ్రా వైపుకు దారులు వెతుకుతున్నారు. ఆంధ్రాకు ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్‌తో పాటు హైదరాబాద్ మహా నగరం నుంచి కూడా పందెం రాయుళ్లు సరిహద్దుకు చేరుకుంటున్నారు. ఆంధ్రా సరిహద్దుల్లో అందరిని ఆకట్టుకునేలా పందెం బరులు ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల ఇండోర్ స్టేడియంలను తలపించే రీతిలో పందెం బరులు తయారు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన విఐపిలు ఉండేందుకు కంటైనర్లతో ప్రత్యేక అతిథి గృహాలు ఏర్పాటు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. సంక్రాంతి సందర్భంగా వచ్చిన కోడి పందెళ్లలో పందెలు, జూదాల మాటున కోట్ల రూపాయలు చేతులు మారే అవకాశం ఉంది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)
బీజాపూర్ జిల్లాలో మద్దేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరంజాడ్‌మద్దేపారి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ (డిఆర్‌జి), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) సంయుక్త బలగాలు గత వారం రోజులుగా అడవిని జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం మావోయిస్టులు భద్రతా బలగాలకు తారసపడ్డారు. దీంతో ముందుగా మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో ఆత్మరక్షణలో భాగంగా పోలీసులకు సైతం ఎదురు కాల్పులు చేశారు. సుమారు రెండు గంటల పాటు ఇరు వర్గాల మధ్య హోరాహోరీ కాల్పులు చోటు చేసుకున్నాయి. మావోయిస్టుల పార్టీ వైపు నుండి కాల్పుల మోతలు ఆగిపోవడంతో వారు అడవుల్లోనికి పారిపోయారని భావించి సంఘటనా స్థలంలో పరిశీలించగా రెండు మహిళా మావోయిస్టుల మృత దేహాలతో పాటు మరో మూడు పురుష మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. మృత దేహాలతో పాటు సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, రెండు సింగల్ తుపాకులు, షాట్ రైఫిల్ గ్రెనేట్ లాంఛర్, మూతి లోడింగ్ గన్, పేలుడు పదార్థాలు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఐజి సుందర్ రాజన్ తెలిపారు. నలుగు మావోయిస్టు మృత దేహాలు కనిపించాయి.వీటితో పాటు మందుగుండు సామాగ్రి, బాణాలు, చెక్క తుపాకులు ఉండటంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 6వ తేదిన మావోయిస్టులు అమర్చిన ఐఇడి బాంబు పేలి 9 మంది భద్రతా బలగాలు ప్రాణం కోల్పోయిన సంగతి విధితమే. కాగా ప్రతీకారేచ్చతో ఉన్న మావోయిస్టులు మరేమైన దాడులకు పాల్పడతారానే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శనివారం కూడా ఐఇడి బాంబు పేలి ఓ జవాన్‌కు తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం రాయపూర్ ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు వైర్వేరు ఎన్‌కౌంటర్లలో మొత్తం 14 మంది మావోయిస్టులు హతమయ్యారు. గత ఏడాది జరిగిన ఎన్‌కౌంటర్లలో 219 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. ఇదిలా ఉండగా శనివారం ఆ రాష్ట్రంలో సుక్మా జిల్లాలో ఇద్దరు మహిళా మావోయిస్టులతో సహా 9 మంది మావోయిస్టులు పోలీస్‌ల ఎదుట లొంగియారు. వారిలో ఐదుగిరిపై రివార్డు ఉండగా మొత్తంగా 43 లక్షల రివార్డును అందించిన పోలీసులు వారితో కలిసి భోజనం చేశారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం పునరావాసానికి కావాల్సిన సహాయసహకారాలు అందిస్తుదని, అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మైనర్ డ్రైవింగ్‌తో పొంచి ఉన్న ప్రమాదాలు


(ఫైల్)

**-అతివేగంగా దూసుకుపోతున్న మైనర్‌ల బైక్ రైడింగ్**
**-తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎక్కడ..?**
**-మోతమోగుతున్న సైలెన్సర్ శబ్దాలు**
**-ప్రమాదాలకు కారణమవుతున్న అతివేగం**

**ప్రజాపక్షం/వైరా:** అతివేగంగా ద్విచక్ర, కార్లు తోలడం ఇప్పుడు యువతకి ఒక ఫ్యాషన్ ట్రెండింగ్‌గా మారింది. అయితే ఈ అతివేగమే వారి పాలిట మృత్యువు అవుతుందనే విషయాన్ని కనిపెట్టలేకపోతున్నారు. మైనర్ పిల్లలు వాహన నిబంధనలు తెలియకుండా అతివేగంగా ద్విచక్ర వాహనాలపై దూసుకుపోతున్నారు. ఇలా మైనర్ విద్యార్థి మైనర్ యువకులు బైకులు అతివేగంగా తోలుతూ ప్రమాదాలు బారిన పడుతున్నారు. పదేపదే పోలీస్, రవాణాశాఖ అధికారులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని చెబుతున్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు పిల్లల వాహనాలు నడిపేటప్పుడు మైనర్ పిల్లలకు బండ్లు ఇవ్వద్దని చెప్పాల్సిన బాధ్యతను సైతం తల్లి దాంట్లో విమర్శిస్తున్నారు. రోడ్డు రవాణా శాఖ నిబంధనలప్రకారం నిండిన యువతి,యువకులు లైసెన్స్ కలిగి ఉండి వాహనాలు నడపాలని చెబుతున్న విషయాన్ని కూడా పట్టించుకునే పరిస్థితిలో ప్రస్తుతం లేరు. కేవలం తమ పిల్లలు ద్విచక్ర వాహనం కార్లు నడుపుతున్నారని సంతోషంతో తల్లిదండ్రులు ఉంటున్నారే తప్ప వారు మైనారిటీ తీరకుండా బండ్లు తోలకూడదని విషయాన్ని గమనించలేకపోతున్నారు. మైనర్ పిల్లలు వాహనాలు ఇవ్వడం తప్పు అనే విషయాన్ని తల్లిదండ్రులు ఎందుకు చెప్పలేకపోతున్నారు. చిన్న పిల్లలకి వాహనాలు చేతికిస్తే ద్విచక్ర వాహనాలపై అతివేగంగా పోవడంతో పాటు కట్స్ కొట్టడం ఒక స్టైల్‌గా భావించి ప్రమాదాలకు గురవుతున్నారు. ఎంతోమంది మైనర్‌లు వాహనాలు తోలేటప్పుడు ప్రమాదాలకు గురైన సందర్భాలు లేకపోలేదు. పోలీస్, రవాణా శాఖ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న మార్పు రాకపోవడం లేదంటే దీనికి బాధ్యత ఎవరు వహించాలి. కేవలం మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రథమంగా తల్లిదండ్రులు చేసే తప్పు ఇది. ఇప్పటికైనా తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా అతివేగంగా పోకుండా కట్టడి చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలి.

**మైనార్టీ తీరకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం: ఎంవిఐ వరప్రసాద్**



18 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనాలను తోలకూడదు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనార్టీ తీరకుండా వాహనాలు నడపడానికి ఇవ్వద్దని పిల్లలు వాహనాన్ని ఏ విధంగా నడపాలో తెలియని పరిస్థితిలో ద్విచక్ర వాహనాలపై అతివేగంగా ట్రాఫిక్ నిబంధనలు తెలియకుండా తోలడం వలన ప్రమాదాలకు గురవుతున్నారని, తల్లిదండ్రులు పర్యవేక్షణ లేకపోవడంతోనే కొంతమంది మైనర్ పిల్లలు అతివేగంగా తోలుతున్నారని, అలా తోలడం చట్టరీత్యా నేరమన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రుల పర్యవేక్షణ పిల్లల పట్ల ఉండాలని వైరా మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్ తెలిపారు.

**మైనర్ డ్రైవింగ్‌లో ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులదే బాధ్యత: సిఐ సాగర్**



మైనార్టీ తీరకుండా పిల్లలు వాహనాలు నడిపే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించవద్దని వైరా సిఐ నునావత్ సాగర్ తెలిపారు. మైనర్ డ్రైవింగ్‌లో ప్రమాదాలు చోటు చేసుకుంటే దానికి తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఎందుకంటే వాహనాలు నడిపేటప్పుడు పిల్లలకు ఎలాంటి మైనార్టీ లేకుండా వాహనాలు ఇవ్వద్దని, ఎందుకంటే తెలిసి తెలియని వయసులో అతివేగంగా వాహనాలు తోలడం వలన ప్రమాదాలకు గురవుతున్నారని, ముఖ్యంగా సెలెన్సర్ శబ్దాలు చేయడం కాట్స్ కొట్టడంతో ప్రమాదాలు గురవుతున్నారని అన్నారు. పిల్లలు వాహనాలు నడుపుతున్నారని సంతోషపడే తల్లిదండ్రులు ఏదైనా ప్రమాదం జరిగితే ఆ శోభ ఏ విధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. తల్లిదండ్రులు పరిరక్షణ పిల్లలపై తప్పకుండా ఉండాలని సిఐ సాగర్ అన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**ప్రజాపక్షం/వైరా:** ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ముగ్గులు వేసి ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిది ఉందని, భారతదేశంలో కులమతాలకు అతీతంగా పేద, ధనిక బేధం లేకుండా జరుపుకునే అత్యంత ప్రముఖమైన పండుగ అని, అదేవిధంగా ఈ పండుగ భౌగోళికపరంగా సూర్యుని మార్పుని కూడా సూచిస్తుందని అన్నారు. ముగ్గులు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అధ్యాపకులు చైతన్య, లత, ధనమ్మ, కృష్ణారావు, అధ్యాపకులు వేణు, మజీద్, రాము, నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## టాలెంట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** యాంత్రిక జీవితంలో కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి వివరిస్తూ వారికి గుర్తుండేలా స్థానిక టాలెంట్ స్కూల్ యాజమాన్యం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా పాఠశాల ఆవరణంతా మామిడి తోరణాలు, రంగవల్లులతో నిండిపోయింది. గొబ్బెమ్మలు, తీరొక్క పూలతో, రేగుపళ్లతో ఈ ముగ్గులను చిన్నారులు అలంకరించడం అందరినీ ఆకట్టుకుంది. అదేవిధంగా భోగి మంటల ప్రాముఖ్యత, గంగిరెద్దులు, హరిదాసులు వేషధారణతో పలువురు విద్యార్థులు అలరించారు. సంక్రాంతి పండుగ తెలిపే చిత్రలేఖనాలను మా విద్యార్థులు పాఠశాల ఆవరణలో అలంకరించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పులి అరుణ మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఎంతో ఇష్టంగా మూడు రోజులు జరుపుకునే పండుగ సంక్రాంతి పండగని అన్నారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కనమతరెడ్డికి సండ్ర పరామర్శ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** గత కొన్ని రోజుల క్రితం రోడ్డు నిర్మాణ విషయంలో మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నానికి పాల్పడి కోలుకున్న శ్రీనివాసరెడ్డిను ఆదివారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఆదివారం సత్తుపల్లి పర్యటనకు వచ్చిన సండ్ర మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చేరుకుని బీఆర్ఎస్ పార్టీ సానుభూతి పరుడు, రైతు కనుమతరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఆయన స్వగృహంలో కలుసుకుని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొందరపాటు నిర్ణయాలతో కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. సండ్ర వెంట మాజీ జడ్పిటిసి కూసంపూడి రామారావు, సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, వినంపల్లి వెంకటేశ్వరరావు, అద్దంకి అనిల్ తదితరులున్నారు.

## నేడు గోదా రంగనాధుల కళ్యాణం



**ప్రజాపక్షం/చింతకాని :** ధనుర్మాసం పందర్భంగా చింతకాని చెన్నకేశవస్వామి దేవస్థానంలో శ్రీగోదారంగథుల కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో చుండూరు రామకోటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా కల్యాణ క్రతువును అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు,గోపీ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/చింతకాని :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం క్రింద అనంతసాగర్ గ్రామానికి మంజూరైన రూ.14 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా అంబటి మాట్లాడుతూ గ్రామ సీమల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సింగారపు రవి,మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు,తూము కోటేశ్వరరావు,బందల నాగార్జున, ఓరుస వీరభద్రం,బత్తుల శ్యాంసుందర్,లెనిన్,చల్లా అచ్చయ్య,నెల్లూరి వెంకటేశ్వర్లు,ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జీవితం నేటి తరానికి ఆదర్శం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** వివేకానంద జీవితం నేటి తరానికి ఆదర్శమని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం వివేకానంద జయంతిని నిర్వహించారు. ఆయ న చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ ప్రగతిలో యువశక్తి కీలకంగా మారిందని అన్నారు. యువత అంతా వివేకానంద చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత సత్తా చాటేలా ముందుకు దూసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు షర్ఫుద్దీన్, సయ్యద్ మోహినుద్దీన్, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ రవాణా శాఖ అధికారి బొర్రా తిరపయ్య వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో గర్వించి తగిన అత్యధిక వ్యక్తుల్లో స్వామి వివేకానంద ఒకరని ఆయన అన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ గ్రామానికి చెందిన ధారావత్ మౌనిక ఎస్సై సెలక్షన్‌లో ఎంపికై ట్రైనింగ్ చేస్తున్న సందర్భంగా ఆమెకి గ్రామస్థులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, కొనకంచ రామకృష్ణ, గోపినాథ్, కోటాచారి, సాయి, అయోధ్య, వెంకటి, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/చింతకాని :** ఆరోగ్య తెలంగాణ నే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చింతకాని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మండలపరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన ముగ్గురు మంది లబ్దిదారులకు రూ.75,000/ విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తుందిని అన్నారు.తమకు చెక్కులు మంజూరీకి కృషిచేసిన ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజా ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం,కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల నాగార్జున, బీసీ సెల్ అధ్యక్షుడు సట్టు వెంకటేశ్వర్లు,నాయకులు షేక్ అలీమ్,చిర్ర సుబ్బయ్య, కూరపాటి రాము, గోగుల శ్రీను, చల్ల వెంకటేష్, ఎస్ రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిటైనింగ్ వాల్ భూ సేకరణను పూర్తి చేయండి

**-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ప్రజాపక్షం/ఖమ్మం :** మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించి భూసేకరణను తొలి ప్రాధాన్యత అంశంగా గుర్తించి పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఆదివారం తన నివాసంలో కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్‌కు అవసరమైన భూమి నిర్మాణ పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. రూ.690 కోట్లతో నిర్మించే 17 కిలో మీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్ వాల్‌కు సంబంధించి రూరల్ మండలం వైపు 1.7 కిలో మీటర్లకు ఖమ్మం వైపు 5.1 కిలో మీటర్లకు ఇబ్బంది లేదని అధికారులు తెలియజేశారు. క్లియర్‌గా ఉన్న ఎనిమిది కిలో మీటర్ల రిటైనింగ్ వాల్ పనులు త్వరిత గతిన పూర్తి చేసేలా చూడాలని ఇందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. జనవరి 15 తర్వాత ఈ రిటైనింగ్ వాల్ పనులను క్రమం తప్పకుండా పరిశీలిస్తామని ఆయన తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్రీజ, నీటిపారుదల శాఖాధికారి వెంకటేశ్వర రావు, అనన్య, ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రెబ్బవరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-బండారుపల్లి వెంకయ్యకు ఘన సన్మానం**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** వైరా మండలం రెబ్బవరం ఉన్నత పాఠశాలలో 1989 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఖమ్మం రెస్టిన్ హోటల్‌లో ఘనంగా జరిగింది. నాటి విద్యార్థి దశను , ఆ నాటి సంగతులను మననం చేసుకుని పులకించి పోయారు. 35 ఏళ్ల క్రితం నాటి పరిస్థితులు, ప్రస్తుత విద్యార్థుల జీవన విధానం పోల్చి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. 35 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారు ప్రస్తుతం ఎవరు ఏమి చేస్తున్నారో అడిగి తెలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉద్యోగ, వ్యాపార రంగాల్లో స్థిరపడిన వారంతా ఒక వేదికపైకి రావడం ఒక రోజు ముందే పండుగ వాతావరణాన్ని తలపించింది. తమకు రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందించిన గురువు బండారుపల్లి వెంకయ్య (కవిత వెంకయ్య)ను ఘనంగా సన్మానించారు. గురువు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న



శిష్యులు పాదాభివందనలు చేసి వారి దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారు జ్యోతి, దోసపాటి బుజ్జి, రాణి, స్వరూపరాణి, పల్లపోతుల రవికుమార్, కేసా వెంకటగురునాథం, ఎస్‌కె ఇబ్రహీం, తూము అజయ్‌కుమార్, బాలబోయిన నర్సింహారావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# గాలీబ్‌పాషా కుటుంబ సభ్యులను కలుసుకున్న ఎంపి రఘురాంరెడ్డి

**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, కాంగ్రేస్‌పార్టీ మండల నాయకులు షేక్ గాలీబ్ పాషా తనికెళ్ల గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్ తోపాటు నూతన గృహాన్ని నిర్మించాడు. ఈనెల 10 న జరిగిన గృహప్రవేశానికి వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్‌నాయక్, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరైన విసయం తెలిసిందే. అయితే ఆదివారం నాడు ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి హాజరయ్యారు. సుమారు గంట సేపు ఉండి కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన గృహాన్ని, షాపింగ్ కాంప్లెక్స్‌ను చూశారు. కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబంలోని పిల్లల చదువులుగురించి అడిగి తెలుసుకున్నారు. పాషా కుటుంబసబ్యులతో గంట సేపు గడిపి అనంతరం వెళ్లారు. ఎంపిని చూసేందుకు పెద్ద సంఖ్యలో తనికెళ్ల, అమ్మపాలెం గ్రామప్రజలు హాజర



య్యారు. ఈకార్యక్రమంలో షేక్ గాలీబ్ పాషా తల్లి ఖాజాబీ, భార్య హసేనాభేగం, పిల్లలు మస్కాన్, మౌలాలీ, లింబ్రా, నాయకులు కోసూరి నాగ, సిద్దు, చవగాని నాగేశ్వరరావు, గడల నరేంద్రనాయుడు, గోపి, అన్వర్, సైదారావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలి

**కౌన్సిలర్ మాదినేని సునీత**





**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని షిరిడి సాయిబాబా మందిరం దగ్గర 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులకు శ్రీమాన్ మెటల్ జనరల్ స్టోర్స్ వారు అందించారు. మొదటి బహుమతి రూ.3116లు రాయల కృపారుడు, రెండో బహుమతి రూ.2116లు రంగా సత్యనారాయణ, వాసవి దంపతులు, మూడో బహుమతిని రూ.1516లు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి అందించారు. కన్సొలేషన్ బహుమతులను మిట్టపల్లి శ్రీనివాసరావు క్లాత్ స్టోర్స్ మిట్టపల్లి జగన్ మోహన్‌రావు, లక్ష్మీ దంపతులు అందించారు. అనంతరం 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ తెలుగు మహిళల సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకంగా రంగవల్లికలు నిలుస్తాయని మహిళలు సంక్రాంతి సంబరాన్ని తలపించేలా ముగ్గులు వేశారని, సంక్రాంతి సంబరాన్ని తలపింఏలా ముగ్గులు వేశారని, సంక్రాంతి పండుగ అనగానే రంగులు పతంగులు ముగ్గులు గంగిరెద్దులు గొబ్బెమ్మలు హరిదాసులతో తెలంగాణ సాంప్రదాయ సంక్రాంతిని అంగ రంగ వైభవంగా ప్రజలందరూ జరుపుకోవాలని అన్నారు. సంపదకు ఆది దేవత లక్ష్మీదేవిని తెల్లవారుజామున ప్రతి వీధిలోకి వస్తుందని, ఇంటి ముందు అయితే శుభ్రంగా తుడిచి కల్లాపు జల్లి ముగ్గు వేసి ఉంటుందో ఆ ఇంట్లోకి లక్ష్మీ దేవి ప్రవేశిస్తుందని అంటారని అన్నారు. అనంతరం మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతుల కుమార్తె హారిక పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. గెలుపొందిన మహిళలకు, బహుమతులను 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత సాయిబాబా మందిరం చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, కోశాధికారి లగడపాటి బోస్, రంగా సత్యనారాయణ, వాసవి దంపతులు మిట్టపల్లి జగన్మోహన్‌రావు, లక్ష్మీ దంపతులు రాయల జదీష్, అన్నపూర్ణ దంపతులు, పుప్పాల అనంతరామయ్య, నల్లమోతు లక్ష్మీనారాయణ, మాదినేని లక్ష్మణరావు, మాదినేని దుర్గాప్రసాద్‌రావు బహుమతులను అందించారు.

# సోమవారం గిరిజన దర్బార్ రద్దు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐటిడిఏలో ప్రతీ సోమవారం నిర్వహించే గిరిజన దర్బారును ఈ సోమవారం రద్దు చేస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాతి సెలవులు సందర్భంగా గిరిజన దర్బారును రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఐటిడిఏలోని గిరిజన గ్రామాల ప్రజలు దీనిని గమనించి భద్రాచలం ఐటిడిఏకు రావద్దని సూచించారు.

# అయోధ్య బాలరామ ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ములకలపల్లి మండల కేంద్రంలోని శ్రీ భక్త అభయాంజనేయ స్వామి దేవాలయంలో అయోధ్య బాలరాముడు ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. అలాగే భోగి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. పోటీలో పాల్గొన్న విజేతలకు పుల్లూరి జయశ్రీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి గొడ్ల ఇందుమతి, ద్వితీయ బహుమతి జీ సాయి శ్రీ, తృతీయ బహుమతి పీ కీర్తి బహుమతులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక పురోహితులు ఓరుగంటి సురేష్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గంగాధర్, సీత, మండల అధ్యక్షులు కారంపూడి సత్యనారాయణ రాజు, మండల కార్యదర్శి కేసరి భద్రం, హనుమాన్ చాలీసా కమిటీ సభ్యులు జయశ్రీ బృందం, ఆలయ కమిటీ ఛైర్మన్ శనగపాటి రవి, జిల్లా సామాజిక సమరసత గొడ్ల రాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి




**ప్రజాపక్షం/భద్రాచలం :** స్వామి వివేకానంద 162వ జయంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు భద్రాచలం పట్టణంలో స్థానిక ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, సర్వమత సమ్మేళనాన్ని దిశ దశలా వ్యాపించ చేసిన మహోన్నత వ్యక్తి వివేకానంద అన్నారు. ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని చెప్పారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, డా.ఎస్‌ఎల్ కాంతారావు, పార్థసారధి, ఇఓ శ్రీనివాస్, సుబ్బరాజు, రామరాజు, రాంబాబు, మారుతీ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

**బిజేపి ఆధ్వర్యంలో...**

భారతీయజనత పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌టిఓ కార్యాలయం వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసిన నాయకులు నివాళ్లర్పించారు. అనంతరం బిజేపి యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొలిశెట్టి రామ్మోహన్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆదర్శప్రాయులని, యువత ఆయన బాటలో నడిస్తే ఉన్నతశిఖరాలు అదిరోహిస్తారని చెప్పారు. నేటి తరం ప్రయోజనాత్మకంగా ముందుకు సాగాలనే వివేకానంద బాటలో నడిచిన నాడే సాధ్యమన్నారు. మొలిశెట్టి అఖిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ కుంజా ధర్మా,మొలిశెట్టి రామ్మోహన్, వెంకన్న, సుదర్శన్, హరీష్, సాయిలక్ష్మణ్, పండు, సాయి, దినేష్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొణిజర్ల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కొణిజర్లలోని శ్రీరామ కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈసందర్భంగా చదువుకునే రోజుల్లో విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఆహ్వానించారు. వారిని ఘనంగా సత్కరించారు. తాము చదువుకున్న రోజుల్లో పాఠశాలలో జరిగిన స్మృతులను గుర్తు చేసుకన్నారు. బాల్య స్నేహితులను కలుసుకున్న 20 ఏండ్ల తర్వాత పాతరోజులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ప్రస్తుతం వారు ఏఏ రంగాల్లో స్థిరపడ్డారు. వారి వివాహాలు , పిల్లల చదువులు, పిల్లలు ఏఏ రంగాల్లో స్థిరపడ్డారు. విషయాలు అడిగి తెలుసుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఎంతో ఆనందించారు ఈకార్యక్రమంలో గురువులు మహమ్మద్ హుస్సేన్, ఆళ్ల రవికుమార్, జి వెంకటేశ్వరరావు, జి కృష్ణారావు, కె ఉమాశంకర్‌రావు, చెన్న కేశవరెడ్డి, కోటయ్య, డి వెంకటేశ్వర్లు, అనంతోజు చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు చల్లగుండల్ల శివరామకృష్ణ, పెరిక నాగరాజు, నల్లమోతు శైలజ, గూడె నరసింహారావు, భూక్యా నరసింహారావు, అచ్చెన గణేష్, గుగులోత్ కృష్ణ, గాలీబు నరసింహారావు, మల్లెంపాటి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్‌పై ఉత్కంఠ..!

-సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమవుతున్న యంత్రాంగం
-రిజర్వేషన్ల కోసం ఆశావహుల ఎదురుచూపు
-ఇప్పటికే ప్రజలతో మమేకమై భారీగా ఖర్చు




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న వారు.. ప్రభుత్వం ప్రకటించనున్న రిజర్వేషన్ల వైపు ఆశగా చూస్తున్నారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ పదవికి ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. వీరంతా ప్రజల మద్దతు కూడ గట్టుకునేందుకు ఇప్పటికే వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ భారీగా ఖర్చు చేస్తున్నారు. ఇటీవల చేపట్టిన కులగణన సర్వే నివేదిక ఆధారంగా రిజర్వే షన్లు ప్రకటించిన తర్వాతనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆశావహుల్లో గుబులు నెలకొంది. రిజర్వేషన్ ఏది వస్తుందో అంచనా వేయలేకపోతున్నారు. ప్రధాన పార్టీల్లో భారీగా ఆశావహులు అధికార కాంగ్రెస్తో పాటు ప్రతిపక్ష పార్టీయన బీఆర్ఎస్, నుంచి సర్పంచ్ స్థానానికి పోటీ చేయాలని ఆశిస్తున్న వారి సంఖ్య భారీగానే ఉంది. ప్రధానంగా ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో గ్రామస్థాయి లో క్రియాశీలకంగా వ్యవహరించిన నేతలు టికెట్లపై ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ విషయానికొస్తే, రాష్ట్రంలో అధికారంలోకి రావడం తో ఆ పార్టీలోకి వలసలు పెద్దఎత్తున జరిగాయి. వివిధ పార్టీల క్రియాశీలక నేతలు కాంగ్రెస్ లోకి చేరారు. వీరికి తోడు కాంగ్రెస్ పార్టీకి మొదటినుంచి వెన్నంటి ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.



**అంచనా వేయలేని పరిస్థితి...**

రిజర్వేషన్లపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో రిజర్వేషన్ల కేటాయింపు ఎలా ఉంటుందో ముందు గానే ఊహించే అవకాశం ఉండేది. గడిచిన నాలుగైదు పర్యాయాలు వచ్చిన రిజర్వేషన్లను బేరీజు వేసుకుని, ఆ తర్వాత ఎన్నికల్లో తమ గ్రామానికి పలానా రిజర్వేషన్ వస్తుందని కచ్చితంగా చెప్ప గలిగేవారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక సారి ఖరారు చేసిన గ్రామ పంచాయతీ రిజర్వేషన్లను వరుసగా పదేళ్లపాటు (రెండు టర్ములు) కొన సాగించింది. అయితే జనాభాలో అధిక సంఖ్యాకు లుగా ఉన్న బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని, జనాభాకు అనుగుణంగా సీట్లు దక్కడం లేదని కొంతకాలంగా బీసీ వర్గాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిం చాలని డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. ఈ మేరకు అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బీసీ డిక్ల రేషన్ ప్రకటించారు. ఆ మేరకు ప్రభుత్వం ఇటీవల కులగణన సర్వే చేపట్టింది. దీని ఆధారంగానే మళ్లీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల్లోకి వెళ్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఏ గ్రామ సర్పంచ్ పదవికి, ఏ రిజర్వేషన్ వర్తిస్తుందో చెప్పలే కపోతున్నారు.

**పెద్దఎత్తున ఖర్చు...**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ అనే తేడా లేకుం డా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నూ ఆశావాహులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎవ రిని పలకరించినా సర్పంచ్ స్థానానికి అభ్యర్థిగానే మాట్లాడుతూ చర్చలు జరుపుతున్నారు. వార్డు సభ్యుల స్థానానికి అంతగా పోటీ లేకపోయినప్పటికీ, సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులపైనే ఎక్కువ గా దృష్టి కేంద్రీకరిస్తున్నారు. జనంలో ఉంటూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పెద్దఎత్తున ఖర్చు చేయడం ప్రారంభించారు.

**ద్వితీయ శ్రేణి హంగామా...**

సర్పంచ్ పదవుల రిజర్వేషన్ స్థానాన్ని బట్టి ఆ తర్వాత జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీల ఎన్నికలపై ఒక నిర్ధారణకు రావొచ్చని పలువురు నాయకులు భావిస్తున్నారు. వీరంతా ప్రభుత్వం ప్రకటించనున్న రిజర్వేషన్ల వైపే ఆశగా చూస్తున్నారు. ఫిబ్రవరిలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో సర్పంచ్, ఉప సర్పం చ్ పదవులపై కన్నేసిన ద్వితీయ శ్రేణి లీడర్ల హంగామా పెరిగింది.

---

## సర్పంచుల సమరానికి
# సై అంటున్న యువకులు..!



**ప్రజాపక్షం/కారేపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టింది. వచ్చే సంక్రాంతికి షెడ్యూల్‌ను విడుదల చేసి...ఫిబ్రవరి రెండో వారంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తోన్నట్లు తెలుస్తోంది. మొత్తం మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించిన విషయం విధితమే. పంచాయితీ ఎన్నికలు ముగిసిన తర్వాత జెడ్‌పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహిస్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లలకు మించి పిల్లలు నిబంధనను ప్రభుత్వం ఇప్పటికే ఎత్తివేసింది. రిజర్వేషన్లలో మార్పులు చేర్పులకు సంబంధించి వేగవంతం చేసినట్టు సమాచారం. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఏడాది జనవరి 31తో సర్పంచుల పదవీలకాలం ముగియడంతో అప్పటి నుండి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని పలు వర్గాల నుండి డిమాండ్ వస్తున్నప్పటికీ సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా రిజర్వేషన్లను పూర్తి చేసి, స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

**పంచాయితీ ఎన్నికల్లో యువ నాయకులు పోటీకి సై....**

సింగరేణి మండలం రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లె యువ నాయకులు సర్పంచ్ అభ్యర్థులుగా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధం అయ్యారు. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో తమ వాహ చాటుకొని ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. భవిష్యత్తులో నాయకులుగా ఎదగాలంటే గ్రామ పంచాయితీ ఎన్నికలను వేదికగా మలుచుకొని ముందుకు సాగాలని అంతర్మధనం చేస్తున్నారు. పాత మాదారం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా గతంలో పోటీలో ఉండి సత్తా చాటి సిపిఎం పార్టీ అభ్యర్థిగా మేజర్ పంచాయితీ సర్పంచ్‌గా గెలుపొందిన అనంతరం నూతనంగా గ్రామ పంచాయితీలగా ఏర్పడిన గుంపెళ్ల గూడెం గ్రామ పంచాయితీలో గత ఎన్నికల్లోను మొదటి సర్పంచ్‌గా గెలుపొందిన గుగులోత్ రాములు నాయక్ ప్రస్తుతం వయసు సహకరించకపోవడంతో తన పెద్ద కుమారుడు యువ నాయకుడు వీరబాబును బరిలో దింపే యోచనలో ఉన్నట్టు సమాచారం. అయితే గత ఎన్నికల్లో గెలుపొందిన రాములు నాయక్‌కు కొన్ని ఆరోగ్య సమస్యలు ఎదురవడంతో అన్ని తానై వీరబాబు వ్యవహరించి తండ్రి ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టే ప్రయత్నం చేసి సఫలం అయ్యారని గ్రామ ప్రజల మాట. ఇక పొతే కొత్తగా ఏర్పాటు అయినా పంచాయితీలో స్మశాన వాటిక నిర్మాణం కోసం వీరబాబు తండ్రి రాములు నాయక్ ఆదేశాలను అనుసరించి వారి సొంత సాగు భూమి నుండి ఎకరం భూమిని స్మశాన వాటిక కోసం ఇచ్చారు. అలాగే మాజీ ఎంపి నామ నాగేశ్వరరావుని కలిసి ఎంపీ నిధులు నుండి 10లక్షల రూపాయలు మంజూరు చేయించి పంచాయితీ పరిధి గ్రామమైన పాత చెన్నంగలగడ్డ గ్రామంలో రోడ్లు వేయించారు. నూతనంగా ఏర్పాటు అయినా గ్రామ పంచాయితీకి గ్రామ పంచాయితీ భవనం లేకపోవడంతో గ్రామ పంచాయితీ భవనం నిర్మించి ప్రజలకు అందుబాటులో గ్రామ పంచాయితీ ఆఫీసును తీసుకొని వచ్చారు. గ్రామ పంచాయితీని పారిశుద్ధ్య కార్యక్రమం నిమిత్తం గ్రామ పంచాయితీలో ఓ ట్రాక్టర్ కొనుగోలు చేశారు. డిఎంఎస్టీ ద్వారా వచ్చిన 28లక్షల నిధులను గుంపెళ్ళగూడెం గ్రామంలో డ్రైనేజ్ పక్క కాలువలను ఏర్పాటు చేశారు. ఈ విధంగా గ్రామ పంచాయితీ అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీలేని పోరాటం చేశారు. యువ నాయకులు వీరబాబు, గ్రామ ప్రజలు, యువకుల కోరిక మేరకు ఈ సారి తండ్రి స్థానంలో తాను సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలబడబోతున్నానని ఈ సారి ప్రజలు వారి ఆశీస్సులు అందించి గెలిపిస్తే పోయినా సారి దాదాపు మా తండ్రి హయాంలో గత ఎమ్మెల్యే, ఎంపీ, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో దాదాపు కోటి రూపాయల నిధులు సాధించి కొత్త గ్రామ పంచాయితీని అభివృద్ధిలో పరుగులు పెట్టించానని, మరో సారి అవకాశం వస్తే గ్రామ అభివృద్ధికి మరింత పట్టుదలతో పని చేస్తానని, గ్రామంలో ఉన్నా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని వీరబాబు పేర్కొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** బీఆర్ఎస్ పార్టీ, నందమూరి బాలకృష్ణ యువ సేన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్లను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు పాటుపడాలని పార్టీ నాయకులు, కార్య కర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, నాయకులు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, హరికృష్ణారెడ్డి, రామారావు, పవన్, అనిల్, అయూబ్‌పాషా, చింతల వెంకటేశ్వరరావు, మరికంటి శ్రీనివాసరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య పాల్గొని టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీర ద్రాడుత్వానికి మానసిక ఉల్లాసానికి స్నేహ సంబంధాలు పెరగడానికి దోహదపడతాయని అన్నారు. క్రీడలు శాంతియువత వాతావరణంలో జరుపుకోవాలని వివాదాలు తలెత్తకుండా మేనేజ్మెంట్ కమిటీ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆటలలో గెలుపోటములు సహజమని ఓడిన వారు బాధపడకుండా విజయం సాధించడానికి మళ్లీ ప్రయత్నం చేయాలని క్రీడాకారులకు అయిన మనోధైర్యం కల్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్, సీనియర్ నాయకులు మహమ్మద్ హతహర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుర్ర వెంకన్న, భరత్, బూర్ణ రవి, కాంగ్రెస్ మండల యువజన నాయకులు వాసం శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.